విశాలాంధ్ర

→ విశాఖపట్నం
→ అనకాపల్లి
→ అల్లూరి సీతారామరాజు

యువగళం పాదయాత్రకు తరలిన టీడీపీ శ్రేణులు

విశాలాంధ్ర – పెదగంట్యాడ: నారా లోకేష్ యువగళం పాదయాత్రకు 75వ వార్డు టీడీపీ శ్రేణులు తరలి వెళ్లాయి. విశాఖ పార్లమెంటరీ పరిధిలోని గాజువాక నియోజక వర్గంలో ముగియనున్న కార్యక్రమంలో పాల్గొన్నారు. 75వ వార్డు కార్పొ రేటర్ పులి లక్ష్మిబాయి, విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ టీడీపీ ఉపాధ్యక్షులు పులి వెంకట రమణారెడ్డి జెండా ఊపి ప్రారంభిచారు. ఈ కార్యక్రమంలో 75వ వార్డు అధ్యక్ష కార్యదర్శులు నమ్మి అప్పారావు, దొమ్మేటి పెరుమాళ్, నాయ కులు ములకలపల్లి పెంటయ్య, పెద్దాడ సోము నాయుడు, టేకేటి పెంటయ్య, బొంగు రాజు, ఏళ్ళంకి రమణ, గోక్యాడ ముత్యాలు, ఉరుకుటి అప్పారావు, మొల్లి సోము నాయుడు ఉరుకుటి సుభాషిణి, ఉరుకుటి వెంకటరావు, ముద్దుర్తి శ్రీరామ మూర్తి, అండిబోయిన రాము నాయుడు, సరోజిని, సన్యాసమ్మ తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీలో అల్ట్రా సౌండ్ స్కానింగ్ ఏర్పాటు

విశాలాంధ్ర – హుకుంపేట: మండల కేంద్రంలోని హుకుంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గిరిజనుల సౌకర్యార్థం అల్ట్రా సౌండ్ స్కానింగ్‌ను సోమవారం ఏర్పాటు చేసినట్లు జిల్లా పరిషత్ చైర్పర్సన్ జి.సుభద్ర చెప్పారు. ప్రభుత్వం నుంచి నూతనంగా మంజూరైన అల్ట్రాసౌండ్ స్కానింగ్ ఎక్విప్మెంట్ ను సోమవారం జిల్లా పరిషత్ చైర్పర్సన్ సుభద్ర, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఎమ్మెల్యే ఫాల్గుణ ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నిరుపేద సామాన్య మధ్యతరగతి ప్రజలందరికీ నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు గాను జగనన్న ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అల్ట్రా సౌండ్ స్కానింగ్‌ను ఏర్పాటు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో అల్లూరి జిల్లా డిఎం ఎండ్ హెచ్ ఓ.జమల్ భాష, తహశీల్దార్ రాజ లక్ష్మి, ఎంపీడీవో వెంకటరావు, ఈవోపీఆర్డీ అప్పలరాజు పాల్గొన్నారు.

ఎస్ఎస్ఏ ఉద్యోగుల వినూత్న నిరసన

విశాలాంధ్ర – యస్.రాయవరం: తమ సమస్యలు పరిష్కరించాలని సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులు గత మూడు రోజులుగా నిరసన కార్యక్రమాలు చేస్తున్నారు. అందులో భాగంగా ఎస్.రాయవరం మండల విద్యాశాఖ కార్యాలయం వద్ద జిల్లా ఎస్ఎస్ఏ ఉద్యోగుల సంఘం కార్యదర్శి జి.నాగేశ్వరరావు వినూత్నంగా నిరసన చేపట్టారు. విద్యాశాఖలో పనిచేస్తున్న తమకు అన్ని రకాల బాధ్యతలు ప్రభుత్వం అప్పగిస్తుందని, అయితే తమ సమస్యలను ఎందుకు పరిష్కరించడం లేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్ఎస్ఏ ఉద్యోగ సంఘం అధ్యక్షులు ఎం. నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

అరకులోయ: సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని పెన్‌డౌన్ కార్యక్రమం కొనసాగుతోంది. సోమవారం స్థానిక మండల కేంద్రంలోని మండల విద్యాశాఖ కార్యాలయంలో పెన్‌డౌన్ చేపట్టారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు డాడీ రమేష్, బి.బాబురావు, పి.మాణి క్యమ్మ, జి.వాసుదేవ్, పి.బలరాం, ఎస్.శ్యాంసుందర్, కంప్యూటర్ ఆపరేటర్ కే.భగత్ రామ్ మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను గాలికి వదిలేసిందని చెప్పారు. కనీస వేతన స్కేలు అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేశారు. న్యాయమైన సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళనకు సిద్ధమని వారు హెచ్చరించారు.

అనంతగిరి: మండలంలో సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు పెన్‌డౌన్ చేసి మండల విద్యా కేంద్రంలో సోమవారం ప్ల కార్డులతో నిరసన తెలిపారు. ప్రతి నెల ఒకటో తేదీన వేతనాలు చెల్లించాలని, సమగ్ర శిక్షలో పనిచేస్తున్న వారందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని నినాదాలు చేశారు. ఈ నిరసనలో సీఆర్పీలు బి.గణేష్ బాబు, జె.రవికుమార్, కె.రామకృష్ణ, కె.సునిత, ఎ.ఆంజనేయులు, మెసెంజర్ కె.కుమారి పాల్గొన్నారు.

రహస్య మంతనాలు బహిర్గతం చేయాలి

విశాలాంధ్ర – కూర్మన్నపాలెం: జిందాల్ స్టీల్‌తో జరుగుతున్న రహస్య మంతనాలను బహిర్గతం చేయాలని విశాఖ పరిరక్షణ పోరాట కమిటీ ప్రతినిధులు ఉక్కు యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఉక్కు ప్రధాన పరిపాలన విభాగం వద్ద ధర్నాను సోమవారం నిర్వహించారు. ఈ ధర్నాలో పోరాట కమిటీ ప్రతినిధులు డి.ఆదినారాయణ, జె.అయోధ్యరాం, నీరుకొండ రామచంద్ర మాట్లాడుతూ విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్‌లో జిందాల్ పరిశ్రమ చేసిన రహస్య ఒప్పందాలను బహిర్గతం చేయాలన్నారు. ఈ పరిశ్రమలను జిందాల్‌కు కట్టపెట్టేందుకు ప్రయత్నం చేస్తున్నారన్నారు. అసలు ఢిల్లీ పెద్దల సమక్షంలో జరుగుతున్న రహస్య చర్చల సారాంశం ఏమిటి? జిందాల్‌తో చీకటి ఒప్పందం పేరుతో జరుగుతున్న కుట్రలను కార్మికులకు బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో కె.ఎస్.ఎన్.రావు, వై.మస్తాన్‌ప్ప, కారు రమణ, చిత్రాడ సన్యాశిరావు, డి.విరమణ, శ్రీనువాస్‌నాయుడు, కామేశ్వరావు, వరసాల శ్రీపువాస్‌రావు, వై.టి.దాస్, బి.గంగరామ్, ఎన్.రామారావు పాల్గొన్నారు.



వైసీపీ హయాంలోనే పేదలకు సంక్షేమ ఫలాలు

విశాలాంధ్ర – ముంచింగిపుట్టు: రాష్ట్రంలో వైసీపీ పాలనలో ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయని ఉమ్మడి విశాఖ జిల్లా చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర అన్నారు. మండలంలోని సుజనకోట పంచాయతీలో 'పల్లెకు పోదాం' కార్యక్రమాన్ని సోమవారం వైసీపీ నేతలు నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల డిజిటల్ బోర్డును ఆవిష్కరించారు. అనంతరం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. వైసీపీ నాలుగున్నరేళ్లలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు వివరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రాష్ట్రంలో జగనన్న ప్రభుత్వం ఏర్పడిన వెంటనే గ్రామ సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసి ప్రజలకు సంక్షేమం మరింత చేరువైందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వి.రమేష్, ఎంపీటీసీ సుబ్బలక్ష్మి, మండల అధ్యక్షుడు పి.మల్లిఖార్జున్, మండల కన్వీనర్ కొండలరావు, వైసీపీ నేతలు కె.దాసు, పులి రాజు తిరుపతి పాల్గొన్నారు.

అక్రమ లేఅవుట్‌పై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర – అచ్యుతాపురం: అక్రమ లేఅవుట్‌పై కలెక్టర్ ఆదేశాలను భేఖాతర్ చేస్తూ రియల్ వ్యాపారులు రియల్ దందా సాగిస్తున్నారని మత్స్యకార నాయకులు చోడిపల్లి అప్పారావు అన్నారు. పూడిమడకలో వేస్తున్న అక్రమ లేఔట్‌పై చర్యలు తీసుకోవాలని సోమవారం స్పందనలో తహశీల్దార్‌కు ఆయన వినతిపత్రం అందజేశారు. మండలంలో మత్స్యకార గ్రామమైన పూడిమడక శివారు పెద్దూరు రెవెన్యూ పరిధిలో గల 127 -3 సర్వే నెంబరు గల భూమిలో ఎటువంటి అనుమతులు తీసుకోకుండా లేఅవుట్ వేసి ఇళ్ల స్థలాల పేరుతో భారీ మొత్తంలో వసూలు చేస్తున్నారని ఆరోపించారు. కలెక్టర్ ఆదేశాలను కూడా పట్టించుకోకుండా అక్రమ లేఔట్‌లో సర్వే రాళ్లను పాతి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారన్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి అక్రమ లేఅవుట్ వేసిన వారిపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేరుగు రవిప్రసాద్, ఎరిపల్లి గంటాలరావు, కోవిరి అప్పలరాజు తదితరులు ఉన్నారు.

అంగన్వాడీ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర – పెదబయలు: మండలంలో అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో గత ఏడు రోజుల నుండి సమ్మె నిర్వహిస్తున్న విషయం విధితమే. సమ్మెలో భాగంగా సోమవారం పెదబయలు మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించి ఎంపీడీవో వీగిన్స్‌కు అంగ న్వాడి వర్కర్స్, హెల్పర్స్ వారి యొక్క డిమాండ్లతో సమస్యల వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సిఐటియు అల్లూరి జిల్లా ఉపాధ్యక్షులు బొండా సన్నీ బాబు, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు టి.రాజమ్మ మాట్లాడుతూ అంగన్వాడి సమ్మెను ప్రభుత్వం అణచి వేయడానికి అనేక రూపాలుగా ప్రయత్నాలు చేస్తోంద న్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మాజీ మండల, అధ్యక్ష కార్యదర్శులు బొండా గంగాధరం, కే.సర్బన్న, వీఆర్ఏ సంఘ నాయకులు, అధ్యక్ష కార్యదర్శులు నీలకంఠం సుందర్దేవ్ నాగన్న, ప్రసాద్, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు కొండమ్మ, శాంతి, మంగమ్మ, వరహాలమ్మ, భవాని పాల్గొన్నారు.

గీతంలో అమెరికన్ నిపుణుడి ప్రసంగం

విశాలాంధ్ర – మధురవాడ: అమెరికాలోని ప్రసిద్ధ కాన్సాస్ స్టేట్ యూనివర్సిటీ బల్క్‌సాలిడ్ ఇన్నోవేషన్ సెంటర్ డైరక్టర్ ప్రొఫెసర్ దండు రాజు సోమవారం గీతం డీమ్డ్ విశ్వ విద్యాలయం విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్మార్ట్ మ్యానుఫ్యాక్చరింగ్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ తదితర అంశాలపై ఆయన ప్రపంచ వ్యాప్తంగా వస్తున్న మార్పులను వివరించారు. ఈ సందర్భంగా గీతం ఫ్యాకల్టీ డవలప్‌మెంట్ సెంటర్ సహ ఇతర విభాగాలను సందర్శించారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాజి డైరక్టర్ ప్రొఫెసర్ నాగేంద్రప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డీన్ ప్రొఫెసర్ విజయశేఖర్, మెకానికల్ ఇంజనీరింగ్ అధిపతి ప్రొఫెసర్ శ్రీనివాస్, ఫ్యాకల్టీ డవలప్‌మెంట్ డైరక్టర్ ప్రొఫెసర్ జి.వి.ఆర్.శర్మ తదితరులు పాల్గొన్నారు.



అగ్రిగోల్డ్ బాధితులకు

డిపాజిట్లు చెల్లించి ఆత్మహత్యలు నివారించాలి

విశాలాంధ్ర బ్యూరో – అనకాపల్లి: అగ్రిగోల్డ్ బాధితుల ఆత్మహత్యల నివారణకు డిపాజిట్లు తిరిగి చెల్లించడమే పరిష్కారమని అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా గౌరవాధ్యక్షులు వై.ఎన్.భద్రం అన్నారు. కలెక్టర్ ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించి జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం అంద జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ అగ్రిగోల్డ్ బాధితులకు 2017 సంవత్సరంలో హనుమంతరాయ గ్రంథాలయంలో ఆమరణ నిరాహార దీక్షలు సందర్భంగా దీక్షలు దగ్గరకు వచ్చి నాటి ప్రతిపక్ష నాయకుడు, నేటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మన ప్రభుత్వం, మనందరి ప్రభుత్వం వచ్చిన వెంటనే 20 వేలు రూపాయలు నెలలో మిగిలిన బాధితులకు 6 నెలలో చెల్లిస్తామని హామీ ఇచ్చారని, ఇప్పటికీ న్యాయం చేయలేదన్నారు. అధిక సంఖ్యలో బాధితులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి అగ్రిగోల్డ్ ఆస్తులను స్వాధీనం చేసుకొని, కోర్టులతో, కేసులతో సంబంధం లేకుండా ప్రభుత్వమే బాధితులకు డిపాజిట్ల చెల్లించి న్యాయం చేయా లన్నారు. కార్యక్రమంలో అధ్యక్షులు కరణం మాణిక్యాల రావు, కార్యదర్శి మొల్లేటి గోపాల రమణ, జె.దుర్గారావు, వై.సూరిబాబు, చిన్నప్పారావు, ఈశ్వరరావు, అప్పారావు, రమణమ్మ, రైతు సంఘం నాయకులు శంకరరావు, కాంగ్రెస్ నాయకులు రామునాయుడు, సీపీఐ మండల కార్యదర్శి చెల్లూరు నాగరాజు పాల్గొన్నారు.

గ్రూప్-1, 2 పోస్టు అభ్యర్థులకు వయోపరిమితి 44 ఏళ్లకు పెంచాలి

విశాలాంధ్ర బ్యూరో – అనకాపల్లి: రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్ -1, 2 ఉద్యోగాల సంఖ్యను పెంచి నియామక నోటిఫికేషన్ ఇవ్వాలని ఏఐవైఎఫ్ అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి వియ్యపు రాజు డిమాండ్ చేశారు. అనేక ఏళ్ల నుండి ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ కోసం ఏపీపీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తామన్న ప్రభుత్వ ప్రకటనను తాము స్వాగతిస్తున్నామని అయితే అభ్యర్థుల వయోపరిమితి మించిపోతున్నందున ఏపీపీఎస్సీ నోటిఫికేషన్‌లో వయోపరిమితుని 42 సంవత్సరాల నుండి 44 సంవత్సరాలకు పెంచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ డిగ్రీ జూనియర్ కళాశాలల లెక్చరర్ పోస్టులకు ఏపీ సెట్ పరీక్షలను వెంటనే నిర్వహించాలని కోరారు. ఆరు సంవత్సరాల నుండి డీఎస్సీ నోటిఫికేషన్ రాలేదని ప్రభుత్వ ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి కూడా నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగులు వయో పరిమితి 44 సంవత్సరాలకు పెంచాలని, గ్రూప్ 1, గ్రూప్ 2 ఉద్యోగ పోస్టులు పెంచి రీ నోటిఫికేషన్ ఇవ్వాలని, మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి 50 వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీకి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో బర్నికాన సాయి, ఎన్.మదన్ మోహన్‌రావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మాకిరెడ్డి రాజుబాబుకు ఘన నివాళులు

విశాలాంధ్ర – గొలుగొండ: గొలుగొండ మండలం చోద్యం గ్రామంలో సీపీఐ నేత కామ్రేడ్ మాకిరెడ్డి రాజుబాబు 25వ వర్ధంతి సందర్భంగా స్థూపం వద్ద జోహార్లు అర్పించారు. సీపీఐ, జిల్లా రైతు సంఘం సీనియర్ నాయకులు మేకా సత్యనారాయణ మాట్లాడుతూ కామ్రేడ్ మేకా సూరిబాబు నాయకత్వంలో పనిచేసిన కామ్రేడ్ మాకిరెడ్డి రాజుబాబు యువజన వయసు నుండి కమ్యూనిస్టు సిద్ధాంతాలతో యువతకి ఆదర్శంగా నిలుస్తూ ఎన్నో భూ పోరాటాలు ద్వారా ప్రజలకు భూముల అప్పగించే పనిలో నిరంతరం పోరాటాలు చేసేవారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మాకిరెడ్డి రామునాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు జి.గురుబాబు, సీపీఐ మండల కార్యవర్గ సమితి సభ్యులు మేకా భాస్కరరావు, లగుడు శ్రీను, పోతల సత్యనారాయణ, గోలుకొండ సత్యనారాయణ, సత్యనారాయణ, గూనురు సత్యనారాయణ, లగుడు బాబులు, నాగిరెడ్డి సత్యనారాయణ, కుమారులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీల పట్ల ప్రభుత్వం నిరంకుశ ధోరణి

సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్.శ్రీనివాసరావు

విశాలాంధ్ర – పెందుర్తి: సమస్యలు పరిష్కరించాలని సమ్మె చేస్తున్న అంగన్వాడీల పట్ల బిజెపి, వైసిపి ప్రభుత్వాలు నిరంకుశ ధోరణి ప్రదర్శిస్తున్నాయని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్.శ్రీనివాసరావు, సమితి సభ్యులు వై.రాంబాబు విమర్శించారు. గత ఏడు రోజులుగా పెందుర్తి తహశీల్దార్ కార్యాలయం వద్ద సమ్మె చేస్తున్న అంగన్వాడీలకు వారు సోమవారం ఉదయం సంఘీభావం తెలిపారు. అంగన్వాడీలతో కలిసి మానవహారం నిర్వహించి ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు, రాంబాబు మాట్లాడుతూ కనీస వేతనం, ఫించన్, గ్రాట్యుటీ, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, అంగన్వాడీలు సమ్మె చేస్తున్నప్పటికి ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమని మండిపడ్డారు. మరోవైపు సచివాలయ సిబ్బందితో అగన్వాడీ కేంద్రాల తలుపులు పగులగొట్టించడం ప్రభుత్వ నిరంకుశత్వానికి నిద ర్శనమని మండిపడ్డారు. అంగన్వాడీలకు సిపిఐ పూర్తి మద్దతు ఇస్తోందని, వారి సమస్యలు పరిష్కరించే వరకు పోరాడు తుందని స్పష్టం చేశారు.

ఏపీలోని వైద్య రంగ సంస్కరణలు దేశానికే ఆదర్శం

విశాలాంధ్ర – విశాఖ కలెక్టరేట్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చేపడుతున్న వైద్య రంగ సంస్కరణలు యావత్తు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ పేర్కొన్నారు. రూ.25 లక్షల వరకు ఆరోగ్యశ్రీ వ్యయ పరిమితి పెంపు వైద్య రంగంలో ఒక మైలురాయిగా నిలుస్తుందని, ఈ నిర్ణయం హర్షణీయమని అన్నారు. పేద, మధ్య తరగతి ప్రజలకు మెరుగైన ఉచిత కార్పొరేట్ వైద్యం అందించే విషయంలో రాష్ట్ర ప్రభు త్వం సాహసోపేత నిర్ణయాలు తీసుకుం టోందని, దానిలో భాగంగానే వ్యయ పరిమితి పెంచిందన్నారు. కొత్త ఫీచర్లతో కూడిన స్మార్ట్ కార్డు, ఆరోగ్యశ్రీ యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చిం దన్నారు. డా.వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కింద రూ.25 లక్షల వరకు వ్యయ పరిమితి పెంపు, ఆరోగ్యశ్రీ యాప్ డౌన్‌లోడ్, కొత్త ఫీచర్లతో కూడిన ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి సోమవారం ప్రారంభించారు. విశాఖపట్టణం కలెక్టరేట్ నుంచి స్థానిక ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్, ఇతర ప్రజా ప్రతినిధులతో కలిసి మంత్రి గుడివాడ అమర్నాథ్ కార్యక్రమంలో భాగస్వామ్యమయ్యారు. వీడియో సమావేశంలో నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి, వాసుపల్లి గణేష్, జీవీఎంసీ కమిషనర్ సి.ఎం.సాయి కాంత్ వర్మ, నెడ్ క్యాప్ మాజీ ఛైర్మన్ కె.కె.రాజు, ఆరోగ్యశ్రీ జిల్లా సమన్వయకర్త డా.కె.వి.వి.ఎస్.ఎన్. రాజేష్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.పి.జగదీశ్వరరావు, ఆరోగ్యశ్రీ జిల్లా మేనేజర్ టి.సత్య శ్రీనుబాబు, వైద్యాధికారులు, ఆరోగ్యశ్రీ టీమ్ లీడర్స్ తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగులను మోసం చేస్తున్న ప్రభుత్వం

విశాలాంధ్ర – విశాఖ : వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరాలు పూర్తయి, మరో మూడు నెలల్లో ఎన్నికలు కోడ్ రాబో తున్నా ఇప్పటివరకూ హామీ ప్రకారం ఉద్యోగాలు భర్తీ చేయకుండా నిరుద్యోగులను మోసం చేసిందని ఏఐఎస్ఎఫ్ విశాఖ జిల్లా కార్యదర్శి యు.నాగరాజు, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు రామారావు, నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ సిద్ధిక్ విమర్శి ంచారు. విశాఖ కలెక్టర్ కార్యాలయం వద్ద విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో సోమవారం ఆందోళన కార్యక్రమం జరిగింది. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉద్యోగ నోటిఫికేషన్ల కోసం లక్షలాది మంది నిరుద్యోగ యువత నిరీక్షిస్తున్నారని అన్నారు. కొందరు తల్లిదండ్రులకు భారం కాలేక తనువు చాలించిన ఘటనలు వింటుంటే మనస్సు కలచి వేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో నిరుద్యోగుల సమస్యలపై చర్చించి నిరుద్యోగుల మెగా డీఎస్సీ, గ్రూప్స్‌కి ప్రిపేర్ అయ్యే నిరుద్యోగులకు వయోపరిమితి 42 నుండి 44 పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీను, ఏఐవైఎఫ్ నాయకులు చరణ్, ఏఐఎస్ఎఫ్ నాయకులు సూర్య, కిరణ్, యూత్ కాంగ్రెస్ నాయకులు శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఖాతాల్లో రూ.2.50 లక్షల కోట్లు జమ

విశాలాంధ్ర – పాయకరావుపేట: వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా పలు పథకాల రూపేణా మహిళ ఖాతాల్లో రూ.2.50 లక్షల కోట్లు జమ చేశారని ఎమ్మెల్యే గొల్ల బాబూరావు తెలిపారు. మండలంలోని పీఎల్‌పురం గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే గొల్ల బాబూరావు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ హయాంలో కంటి ముందు పాలన, ఇంటి ముందు ప్రభుత్వం ఉందన్నారు. ఆరోగ్యశ్రీ పథకంలో ఇప్పటి వరకు రూ.10 లక్షలకు మాత్రమే చికిత్స చేసుకునే అవకాశం ఉందని, ప్రస్తుతం రూ.25లక్షలకు పెంచిన ఘనత జగన్మోహ న్‌రెడ్డికే దక్కుతుందని తెలిపారు. రూ.200 కోట్లతో ఇంటింటికి కుళాయి కార్యక్రమం చేపట్టాన న్నారు. వైసీపీ ప్రభుత్వం విద్య, వైద్యం, వ్యవసాయంకు పెద్ద పీట వేశారని తెలిపారు. ఈ సంద ర్భంగా పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్, పార్టీ మండల పార్టీ మండల అధ్యక్షుడు చిక్కాల రామారావు, వైసీపీ జిల్లా ప్రచార కమిటి విభాగం అధ్యక్షుడు దగ్గుపల్లి సాయిబాబా, జడ్పీటీసీ లంకా సూర్యనారాయణ, ఇసరపు తాతారావు, జగతా శ్రీను, సర్పంచ్‌లు పడాల సోమన్నదొర, కోడా కోటేశ్వరరావు, ఎంపిటిసి కొంతం నరేష్ (దివాణం), మత్స్యకార కార్పోరేషన్ డైరక్టర్ చోడిపిల్లి శ్రీని వాసరావు, వంగలపూడి రామారావు, దేవవరపు రాజేష్‌ఖన్నా, గెద్దమూరి శ్రీనివాసరావు, పల్లెల వెంకట్, యజ్జల సత్యనారాయణ, నీలాపు చిరంజీవిరెడ్డి, పక్కుర్తి లోవకుమార్, బి. శ్రీదేవి పాల్గొన్నారు.

అప్పన్నను దర్శించుకున్న రాష్ట్ర ఫుడ్ కమిషన్ మెంబర్

విశాలాంధ్ర – సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామి వారిని రాష్ట్ర ఫుడ్ కమిషన్ (పాక్షిక న్యాయవ్యవస్థ) మెంబర్ బి.కాంతారావు తమ కుటుంబ సభ్యులతో దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. తొలుత వీరు కప్పస్థంభం ఆలింగనం చేసుకుని తమ గోత్ర నామాలతో స్వామివారికి సంకల్పం చేయించారు.

పెద్దదేముడు ఆలయానికి గ్రావెల్ రోడ్డు మంజూరు

విశాలాంధ్ర – దుంబ్రిగూడ: మండల ంలోని పోతంగి పంచా యతీ ఆరాధ్య దైవం పెద్దదేముడు ఆలయానికి గ్రావెల్ రోడ్డు మంజూరు చేస్తున్నట్లు స్థానిక ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ చెప్పారు. పోతంగి పంచాయతీ పరిధిలోనున్న 36 గ్రామాలకు ఆరాధ్య దైవంగా కొలుస్తున్న పెద్ద దేవుడు మహోత్సవంలో భాగంగా సోమ వారం ఆలయాన్ని సందర్శించి ఇక్కడి పూజారిలతో ప్రత్యేక పూజలను ఎమ్మెల్యే నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ పంచాయతీ ప్రజలతోపాటు నియోజకవర్గ ప్రజలంద రికీ ఆ దేవుని ఆశీస్సులు ఉండాలని అన్నారు. ఈ కార్య క్రమంలో సర్పంచ్ వెంకట్రావు, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

గంజాయి సాగుకు దూరంగా ఉండాలి

విశాలాంధ్ర – జి.మాడుగుల: మండలంలోని గడుతూరు, కె.కోడాపల్లి పంచాయతీలోని పలు గ్రామాల్లో సీఐ రమేష్ సందర్శించారు. గ్రామాలలో ఉన్న పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గంజాయి సాగుకు దూరంగా ఉండాలని, గంజాయి సాగు చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. వాహనాలు పరిమితికి మించి జనాలను ఎక్కించినా చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మాతే వెంకటరమణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సీఎం పర్యటనను విజయవంతం చేయండి

విశాలాంధ్ర – చింతపల్లి: ముఖ్యమంత్రి వైయస్ జగన్ చింతపల్లి పర్యటనను విజయవంతం చేయాలని స్థానిక మండల కో ఆప్షన్ సభ్యుడు షేక్ నాజర్ వలి అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన తరువాత మొట్టమొదటిసారిగా చింతపల్లి విచ్చేయుచున్న శుభ సందర్భాన్ని పురస్కరించుకుని వైసీపీ ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులతోపాటు అల్లూరి జిల్లాకు చెందిన యావన్మంది ప్రజానీకం తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈపీఎస్ భాగ్యలక్ష్మికి జీవన సాఫల్య పురస్కారం

విశాలాంధ్ర – మల్కాపురం: ప్రముఖ జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ స్త్రీ వన్ ఇండియా ప్రతి సంవత్సరం ఇచ్చే విమెన్ అచీవర్స్ అవార్డులను 2023వ సంవత్సరానికి గాను విశాఖలోని నోవాటెల్ హోటల్లో నిర్వహించింది. దేశవ్యాప్తంగా వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన 26 మంది మహిళలకు ఈ అవార్డులను అందజేసింది. జీవన సాఫల్య పురస్కారాన్ని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మికి అందజేసి సత్కరించింది. కార్యక్రమంలో మాజీ కేంద్రమంత్రి కిల్లి కృపారాణి, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, సెయింట్ ఆన్స్ కళాశాల పూర్వ ప్రిన్సిపాల్ సిస్టర్ ట్రిసా మేరీ, సంస్థ వ్యవస్థాపకురాలు స్టెల్లా మైకేల్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ పొదుపుపై అవగాహన

విశాలాంధ్ర – పీఎం పాలెం/కొమ్మాది: విద్యుత్ పొదుపు వారోత్సవాల్లో భాగంగా జోన్ 3 డివిజన్ ఈఈ పోలాకి శ్రీనివాస్ నేతృత్వంలో పీఎం పాలెం సబ్ స్టేషన్ ఏఈ మండల అప్పన నాయుడు ఆధ్వర్యంలో మహా విశాఖ ఆరో వార్డు పరిధి పీఎం పాలెంలో గల సృజన పాఠశాలలో విద్యార్థులకు సోమవారం విద్యుత్ వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు నిర్వహించిన వ్యాస రచన పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మణి, ఉపాధ్యా యులు, పీఎం పాలెం విద్యుత్ సెక్షన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సాయి గణపతిలో నైపుణ్యాభివృద్ధి శిక్షణ

విశాలాంధ్ర – ఆనందపురం: ఆనందపురం మండలం గిడిజాలలోని సాయి గణపతి పాలిటెక్నిక్‌లో ఇనిస్ట్యూట్ అండ్ ఇండస్ట్రీ సెల్ ఆధ్వర్యంలో ఇసుజు కార్ల మానుఫ్యాక్చరింగ్ సంస్థ సోమవారం విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధిపై శిక్షణ ఇచ్చారు. ఇసుజు కంపెనీ ప్రెసిడెంట్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ రాజేష్ మెటల్ ఫోర్ర్స్టిక్ కట్ సెక్షన్ ఇంజన్‌ను ప్రారంభించి మిషన్ పనితీరుపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఎస్.వేణుగోపాల్, ప్రిన్సిపాల్ డాక్టర్ యల్.మహేశ్వరరావు, డాక్టర్ జివి ప్రదీప్ వర్మ పాల్గొన్నారు.

వాలంటీరు పోస్టులకు ఇంటర్వ్యూలు



విశాలాంధ్ర – భీమిలి: మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ, జోన్-1 భీమిలి 1 నుండి 3 వార్డులలో గల 15 సచివాలయాల పరిధిలో వాలంటీర్లుగా పని చేయుటకు ఖాళీగా నున్న 16 మందికి గాను ఆన్‌లైను ద్వారా 46 మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరికి నిర్వహించిన ఇంటర్వ్యూలో 27 మంది పాల్గొన్నారు. మిగిలిన 19 మందికి 19వ తేదీ ఉదయం ఇంటర్వ్యూలు నిర్వహించబడతాయని జెడ్సీ తెలిపారు.

అంగన్‌వాడీల నాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలి..!

విశాలాంధ్ర – జి.మాడుగుల: అంగన్వాడీల ఆందోళనకు తమ మద్దతు తెలుపుతున్నట్టు మావోయిస్టు పార్టీ ఆంధ్ర ఒరిస్సా బోర్డర్ స్పెషల్ జోన్ కార్యదర్శి గణేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అయితే వైఎస్ఆర్సీపీ జగన్ అధికారంలోకి రావడానికి ముందు రాష్ట్రంలో నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించడానికి 2.65 లక్షల ఉద్యోగాలు కల్పిస్తానని హామి ఇచ్చారని, అలాగే ప్రభుత్వ ఉద్యోగులకు సీపీఎస్‌ను రద్దు చేస్తాననీ, అంగన్‌వాడీలకు వేతనాల పెంపుదలతోపాటు ఇతర అలవెన్సులను అమలు చేస్తానని ప్రకటించారన్నారు. ఉద్యోగుల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష, కక్షపూరిత అణచివేత విధానాలను ఖండిస్తూ ఎక్కడికక్కడా వైఎస్ఆర్సీపీ నాయకులను నిలదీయాలని, గోరావ్ చేయాలని పిలుపునిచ్చారు.

అర్జీదారుల సమస్యలకు సత్వర పరిష్కారం

విశాలాంధ్ర – విశాఖ కలెక్టరేట్: ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక జగనన్నకు చెబుదాం (జేకేసీ)లో వచ్చిన అర్జీలు సత్వరమే పరిష్కారం కావాలని జాయింట్ కలెక్టర్ కె.ఎస్.విశ్వనాథన్ జిల్లా అధికారులను ఆదేశించారు. అర్జీల పరిష్కారంలో ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని, నిర్ణీత కాలవ్యవధిలో నాణ్యమైన పరిష్కారం చూపాలని సూచించారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమం సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన ప్రజల నుంచి వివిధ సమస్యలపై అర్జీలను స్వీకరించారు. ప్రజల నుంచి 194 వినతులు రాగా వాటిలో 89 రెవెన్యూ శాఖ, 13 పోలీసు శాఖ, 47 జి.వి.ఎం.సి, 45 అర్జీలు ఇతర శాఖలకు చెందినవి ఉన్నాయి. కార్యక్రమంలో ఏసీపీ బాపూజీ, జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్, రెవెన్యూ డివిజనల్ అధికారి హుస్సేన్ సాహెబ్, జీవీఎంసీ, ఇతర శాఖలకు చెందిన జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తూర్పుకాపులకు బిసిడి మంజూరు చేయాలి

విశాలాంధ్ర – యస్.రాయవరం: తూర్పు కాపులకు బి సి డి ధ్రువపత్రాలను మంజూరు చేయాలని అనకాపల్లి జిల్లా తూర్పు కాపు సంక్షేమ సంఘం అధ్యక్షుడు కరణం శ్రీహరి డిమాండ్ చేశారు. సోమవారం ఎస్. రాయవరం తహసిల్దార్ కార్యాలయం వద్ద తూర్పు కాపుకు చెందిన ప్రజాప్రతినిధులు నాయకులు మహా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎస్. రాయవరం మండలంలో బి సి డి తూర్పుకాపు

ధ్రువపత్రాలను ఇవ్వడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వాలు ఇచ్చిన జీవోలు ప్రకారం తూర్పుకాపులు అందరికీ బీసీడీలు ఇవ్వాలని అన్నారు. దరఖాస్తు చేసుకున్న వారికి సకాలంలో రెవెన్యూ అధికారులు ధ్రువ పత్రాలు ఇచ్చే లాగా చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ విజయ్ కుమార్ ను కోరారు. మండలంలోని అర్హులైన తూర్పు కాపులకు బి సిడి మంజూరు చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం అధ్యక్షుడు కోరుకొండ సాంబశివరావు, సర్పంచులు కర్రి సత్యనారాయణ, సేనాపతి శ్రీరామ్, మండల తూర్పు కాపు సంఘం అధ్యక్షులు వెలగా అప్పారావు, తూర్పు కాపు సంఘం నాయకులు అమలకంటి అబద్ధం, వజ్రపు శంకరరావు, వీసం అప్పలస్వామి నాయుడు,వీసం ప్రకాష్, అడపా శేషగిరి , నక్క శివ శంకర్, పులి సత్తిబాబు, తాడేల శ్రీను, బాదంపల్లి జోగినాయుడు తదితరులు పాల్గొన్నారు.

పంట పొలాల పరిశీలన

విశాలాంధ్ర – రావికమతం: ఇటీవల కురిసిన మిచౌంగు తుఫానుకు నష్టపోయిన పంట పొలాలను మండల కమిటీ సభ్యులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మండల స్థాయిలో వ్యవసాయాధికారి, తహశీల్దారు, ఎంపీడీవోతో కూడిన కమిటీ సభ్యులు మండలంలో అన్ని గ్రామ పంచాయతీలలో పర్యటించి జరిగిన నష్టాన్ని అంచనా వేస్తున్నారు. ఈ సందర్భంగా సోమవారం మండల కమిటీ సభ్యులైన వ్యవసాయాధికారిణి డి. రూప, తాసిల్దార్ ఎస్ఏ మహేశ్వరరావు, ఎంపీడీఓ వెంకన్నబాబులు కవగుంట, గుమ్మాలపాడు చినపాచీల, కమీర గ్రామాల్లో పర్యటించి జరిగిన నష్టాన్ని పరిశీలిస్తున్నారు. అందులో భాగంగా కవగుంట

గ్రామంలో భారీగా నష్టపోయిన రైతుల యొక్క పంట పొలాలను సర్పంచ్ దాసరి సూర్యకుమారి సచివాలయ కన్వీనర్ దాసరి వరహాలు సమక్షంలో పరిశీలించారు. తుఫానులో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకునే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. ప్రభుత్వ అధికారుల ద్వారా జరిగిన నష్టాన్ని అంచనావేసి రైతులను ఆర్థికంగా ఆదుకునేందుకు చర్యలు చేపట్టిందన్నారు. కవగుంట పంచాయతీ పరిధిలో కవగుంట, బుడ్డి బంద రెండు రెవిన్యూ గ్రామాలు ఉన్నాయన్నారు. ఈ రెండు గ్రామాలలో అనేక మంది రైతుల వరి పంటలు ఇటీవల కురిసిన వర్షాలకు పూర్తిగా నీట మునిగి పడిపోవడంతో రైతాంగం చాలా నష్టపోయింది అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బికె ఇంచార్జ్ శరత్ కుమార్, మాధురి, సత్యనారాయణ, సాగర్, విఆర్ఓ మురళీకృష్ణ, రైతులు పి.రాజారావు, రమణ, సతీష, బంగారమ్మ తదితరులు పాల్గొన్నారు.

అమెజాన్లో హెూం షాపింగ్ స్ప్రీ ప్రత్యేక అమ్మకాలు

విశాలాంధ్ర –విశాఖపట్నం:అమెజాన్ డాట్ ఇన్ లో రానున్న పండుగలు, శీతాకాలపు సీజను పురస్కరించుకొని హెూం షాపింగ్ స్ప్రీ పేరుతో ప్రత్యేక అమ్మకాలను అందుబాటులోకి తీసుకొచ్చినట్టు ఆ సంస్థ ప్రతినిధి వెల్లడించారు. 16వ తేదీ నుంచి అమెజాన్ డాట్ ఇన్‌లో సేల్స్ అందుబాటులో ఉన్నాయన్నారు. హావెల్స్, లివ్గార్డ్, లూమినాస్ ఇంకా ఎన్నో వంటి ప్రసిద్ధిచెందిన బ్రాండ్స్ వీటిలో ఉన్నాయన్నారు. హెూమ్, కిచెన్ అవుట్ డోర్ ఉత్పత్తులుపై 70 శాతం వరకు రాయితీలు ఉన్నాయన్నారు. సిటీబ్యాంక్, కోటక్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా ఇంకా ఎన్నో వాటినుండి 10 శాతం తక్షణ డిస్కౌంట్ పొందవచ్చు అన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల పెన్‌డౌన్

విశాలాంధ్ర – దుంబ్రిగుడ: సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సమగ్ర శిక్ష (ఎస్ఎస్ఏ) ఉద్యోగులు ఈనెల 16 నుంచి పెన్ డౌన్ కార్యక్రమాన్ని చేపడుతున్నారు. ఇందులో భాగంగా సోమవారం మండల విద్యాశాఖ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. సి ఆర్ పి లు పెన్ డౌన్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సిఆర్ పిలు మాట్లాడుతూ గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను, న్యాయమైన ఇతర సమస్యలను తక్షణమే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సి ఆర్ పి లు పద్మ ,నాగేంద్ర, సింహబలుడు, తదితరులు పాల్గొన్నారు.

సీజన్‌కి అతిపెద్ద సేల్‌ను ప్రకటించిన లైఫ్‌స్టైల్

విశాలాంధ్ర –విశాఖ సిటీ: తాజా ధోరణులకు సంబంధించి భారతదేశపు సుప్రసిద్ధ ఫ్యాషన్ కేంద్రంగా వెలుగొందుతున్న లైఫ్‌స్టైల్, అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'సేల్'ను నేడు ప్రకటించింది. లైఫ్‌స్టైల్ వద్ద కొనుగోళ్లు జరిపిన వినియోగదారులు 50 శాతం వరకూ రాయితీ పొందడంతో పాటుగా మరెన్నో ఉత్సాహపూరితమైన డీల్స్‌ను తాజా శైలిలో అత్యున్నత ఫ్యాషన్ బ్రాండ్ల వ్యాప్తంగా పొందవచ్చు. ప్రముఖ జాతీయ మరియు అంతర్జాతీయ ఫ్యాషన్ బ్రాండ్‌ల నుండి తాజా ట్రెండ్‌ల యొక్క విస్తృతమైన ఎంపికతో, లైఫ్‌స్టైల్ యొక్క సేల్ ఫ్యాషన్ ప్రియులకు వారి వార్డ్‌రోబ్‌లను సమున్నతం చేయడానికి గొప్ప అవకాశాన్ని అందిస్తుంది.

మారిట్రానిక్స్ ఇండియా విస్తరణకు ప్రణాళికలు

విశాలాంధ్ర – విశాఖ సిటీ: సెంటెనా గ్రూప్ కంపెనీకి చెందిన ప్రముఖ మెరైన్ ఎక్విప్‌మెంట్, మెరైన్ స్పేర్ పార్ట్స్ సప్లయర్ %ఓ% సిస్టమ్ ఇంటిగ్రేటర్ మారిట్రానిక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ (యంఐపియల్), విశాఖపట్నంలో నగరంలో తన భారీ విస్తరణకు ప్రణాళికలు చేపట్టడం ద్వారా భారీ టర్నోవర్ సాధించే దిశగా అడుగులు వేస్తూ నగరంలో తన సముద్ర సంబంధిత టెక్నాలజీ ఆర్డర్లను అనేక రెట్లు పెంచుకోవాలని చూస్తోందని మారిట్రానిక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ వెంకటేశన్ ఎన్ అన్నారు.

చీమలాపల్లిలో సుబ్రహ్మణ్యస్వామి కళ్యాణం

విశాలాంధ్ర – పెందుర్తి: సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి పురస్కరించుకొని జీవీఎంసీ 95వ వార్డు చీమలాపల్లి గ్రామంలో శ్రీ కోదండ సీతారామాలయ సముదాయంలో శ్రీ వల్లి దేవసేనా సహిత సుబ్రహ్మణ్య స్వామి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్ ముమ్మన దేముడు కళ్యాణ వేడుకలో పాల్గొని స్వామివారికి పూజాదికాలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు వజ్జల శ్రీనివాసాచార్యులు వేదమంత్రాలతో నిర్వహించిన ఈ కళ్యాణంలో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం ఆలయకమిటీ 2000 మందికి ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని కార్పొరేటర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మార్కెటింగ్ డైరెక్టర్ అయిత ఎర్రయ్య,దువ్వి అప్పారావు,బొట్ట గోవింద్, అయిత అప్పలరాజు, యల్లపు పరదేశినాయుడు, కెంగం రామకృష్ణ స్వామి, రెడ్నం హరికుమార్, దువ్వి కిషోర్, కంచిబోయిన సంతోష్, బొట్ట నూకఅప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

ఇసుక మాఫియాపై ఫిర్యాదు

విశాలాంధ్ర – హుకుంపేట: అక్రమ ఇసుక తవ్వకాలకు అనుమతులు ఇవ్వలేదని నాపై దాడికి యత్నించిన తీగల వలస సర్పంచ్ పాంగి బేసు, ఎంపీటీసీ నాగరాజు, సర్పంచ్ కుమారుడిపై జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పిలకు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని స్థానిక తహశీల్దార్ రాజలక్ష్మి తెలిపారు. సోమవారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గత కొంతకాలంగా కామయ్యపేట పరిధిలో గల గడ్డవాలు ప్రాంతంలో ఇసుక తవ్వకాలు సాగించి వారికి పంచాయతీ నుండి 300 రూపాయలు తీసుకుంటూ రసీదులు ఇచ్చేవారని అయితే ఈ విషయంపై పలు దినపత్రికలో ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నట్టు వార్తలు ప్రచురితం కావడంతో తమ సిబ్బందితో కలిసి ఆ క్వారీలను నిలుపుదల చేయడం జరిగిందన్నారు. కొంతకాలం ఇసుక క్వారీలు నిలుపుదల చేసి సోమవారం తమ వద్దకు వచ్చి ఇసుక తవ్వకాలకు తక్షణమే అనుమతి ఇవ్వాలని ఒత్తిడి తీసుకొచ్చారు. అనుమతులు ఇవ్వాలంటే అవి మా చేతుల్లో లేవని జిల్లా కలెక్టర్ పరిధిలోకి వస్తుందని కరాకండిగా చెప్పిన ఒక మండల మేజిస్ట్రేట్ మహిళ అని చూడకుండా నాపై దురుసుగా ప్రవర్తిస్తూ దాడికి యత్నించారని అన్నారు. ఆఫీసు సిబ్బంది వారిని బయటకు పంపించినా మరలా వచ్చి దుర్భాష లాడారని ఆమె పేర్కొన్నారు. ఈ విషయంపై తీగల వలస సర్పంచ్ అతని కుమారుడు ఎంపీటీసీపై జిల్లా కలెక్టర్, ఎస్పి, స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం అయిందని ఆమె తెలిపారు.

7వ రోజుకు అంగన్వాడీల సమ్మె

విశాలాంధ్ర – భీమిలి: అంగన్వాడీల సమ్మె 7వ రోజుకు చేరుకుంది. సీఐటీయూ కార్యాలయం నుండి భీమిలి రోడ్డు మీదుగా తాతా థియేటర్ రోడ్డుకి చేరుకొని అక్కడ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు దాదాపుగా 500 మంది కార్యకర్తలతో భారీ ర్యాలీ చేశారు. సీఐటీయూ జోన్ అధ్యక్షులు ఆర్ఎస్ఎన్ మూర్తి మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని, కనీస వేతనం 26 వేలు చెల్లించాలని, గ్రాట్యుటీ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగనవాడి ప్రాజెక్ట్ గౌరవ అధ్యక్షురాలు కె.వెంకటలక్ష్మి, శ్రీదేవి, లక్ష్మి, పద్మ, ఏఐటీయూసీ నుండి అనురాధ, సీఐటీయూ నాయకులు రవ్వ నర్సింగరావు పాల్గొన్నారు.

అనంతగిరి: అనంతగిరి మండల కేంద్రం తహశీల్దార్ కార్యాలయం ఎదుట రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న సమ్మెలో భాగంగా 7వ రోజు జరుగుతున్న సమ్మెను జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జి.కళావతి, అనంతగిరి సిఐటియు అధ్యక్షులు పి.మంజుల అధ్యక్షతన అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు సీఐటీయూ ఆధ్వర్యంలో జరుగుతున్న సమ్మెలో భాగంగా మానవహారం చేపట్టారు. అనంతగిరి జెడ్పీటీసీ

దీసరి గంగరాజు మద్దతు తెలిపారు. అంగన్వాడీ విధులను సచివాలయం సిబ్బందికి అప్పజెప్పి సమ్మెను నిర్వీర్యం చేస్తామంటే గత ప్రభుత్వాలకు పట్టిన గతే ఈ ప్రభుత్వానికి కూడా పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి సిపిఎం పార్టీ సెక్రటరీ సోమెల నాగులు, అంగన్వాడీ యూనియన్ నాయకులు కమిడి లక్ష్మి, ఎం.అరుణ, జి.సింహాచలం, సాగర సుమిత్ర, శాంతిమణి, కొర్ర లక్ష్మి, కించాయి సరస్వతి, చిట్టమ్మ, భారతి, లక్ష్మి, చిలకమ్మ, బి.శాంతికుమారి, గిరిజన సంఘం నాయకుడు నరాజీ, సురేష్ పాల్గొన్నారు.

వి.ఆర్.పురం: అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని గిరిజన సంఘం మండల కార్యదర్శి పూనెం ప్రదీప్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 7వ రోజు కొనసాగుతున్న సమ్మెకి సంపూర్ణ మద్దతు

ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి ముత్యాల రామారావు, సీపీఎం పార్టీ మండల కార్యదర్శి సోయం చిన్న బాబు, మండల నాయకులు వంకు సత్తిబాబు, వాళ్ళ కృష్ణ రెడ్డి, సుబ్బారావు, హాజరత్ లక్ష్మణ్ రావు, ఖాదర్, గొర్రె వెంకటేష్, కారం సత్తి బాబు తదితరులు పాల్గొన్నారు.

నర్సీపట్నం: సమస్యల పరిష్కారానికి రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీలు నిర్వహిస్తున్న సమ్మె నర్సీపట్నంలో కూడా ఏడవ రోజుకు చేరింది. సోమవారం ఉదయం 11 గంటలకు ఎల్ఐసి కార్యాలయం నుండి ఆర్డీఓ కార్యలయంకు నినాదాలతో బ్యారీ ర్యాలిగా వచ్చి కార్యాలయంలో బైటాయించి ధర్నా

నిర్వహించారు. ఈ సందర్భంగా జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ ఎన్నికలలో అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలు మరచి, సమ్మెలో ఉన్నవారిని బెదిరించి, భయభ్రాంతులకు గురిచేసి సమ్మెను విచ్ఛిన్నం చేయడం తగదన్నారు. కార్యక్రమంలో ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. అప్పలరాజు, ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు బి.ప్రభావతి, ఎపి అంగ్‌వాడి వర్కు హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు దుర్గారాణి, కాంగ్రెసు పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మీశాల సుబ్బన్నా, నాన్ షెడ్యూల్ గిరిజన సంఘం జిల్లా నాయకులు కె.గోవింద్ తదితరులు మాట్లారు.

జీకేవీధి: అంగన్వాడీలు చేస్తున్న సమ్మెను విచ్ఛిన్నం చేసేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తుందని సిఐటియు జిల్లా అధ్యక్షులు బోనంగి చిన్నయ్యపడాల్ సూచించారు. జీకేవీధి మండల కేంద్రంలో అంగన్వాడీలు ఏడో రోజు సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించి అనంతరం మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా చిన్నయ్యపడాల్ మాట్లాడుతూ అంగన్వాడీల సమ్మెకు ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. అలాకాకుండా సమ్మె విచ్ఛిన్నానికి ప్రభుత్వం కారణమవుతుందని మండిపడ్డారు. అంగన్వాడి సెంటర్లను బలవంతంగా తాళాలు వగలగొట్టి ఫీడింగ్ ఇస్తామని చెప్పి దొంగల్లాగా తాళలు వగలగొట్టడంపై అంగన్వాడీలు తిరుగుబాటు చేయడం జరుగుతుందని వివరించారు. మూడు నెలల్లో ఎన్నికలు రానుందని ఈ నేపథ్యంలో 21న అల్లూరి జిల్లా చింతపల్లి మండలంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పర్యటన సందర్భంగా అంగన్వాడీలకు స్పష్టమైన ప్రకటన చేయాలని లేదంటే సభను అడ్డుకొని నిరసనను తెలియజేస్తారన్నారు. అంగన్వాడి సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు సమ్మె విరమించబోరని పునరుద్ఘాటించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో జీకే వీధి మండల సమావేశానికి వస్తున్న పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి జీకే వీధిలో అంగన్వాడీలు అడ్డుకొని సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో సిఐటియు జీకే వీధి మండల కార్యదర్శి గడుతూరి సత్యనారాయణ, ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు. సత్యవతి, అప్పల నరస మరియు మండలంలో ఉన్న అంగన్వాడీలందరూ పాల్గొన్నారు.

దివ్యాంగులకు మనోధైర్యం కల్పించాలి

విశాలాంధ్ర – పెందుర్తి: దివ్యాంగులకు మనోధైర్యం కల్పించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని జీవీఎంసీ జోన్ – 8 కమిషనర్ మల్లయ్య నాయుడు, బిజెపి పెందుర్తి నియోజకవర్గం బిజెపి కన్వీనర్ గొర్లె రామునాయుడు అన్నారు. రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అలీమ్ కో, జిల్లా అధికార యంత్రాంగం సంయుక్త నిర్వహణలో దివ్యాంగుల ఉపకరణముల పంపిణీ కోసం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం పెందుర్తి తాండ్రపాపారాయుడు కళ్యాణ మండపంలో సోమవారం నిర్వహించారు. మల్లయ్య నాయుడు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దివ్యాంగుల అభ్యున్నతికి కృషి చేస్తున్నాయని, వీరికి పెన్షన్లు ఉద్యోగ, విద్యలో రిజర్వేషన్లు అమలు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ పేరు నమోదు చేసుకొని వైద్యులు సూచించిన ఉపకరణములను పొందాలని సూచించారు. కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ పెందుర్తి నియోజక వర్గం కన్వీనర్ గొర్లె రామనాయుడు, ప్రభుత్వ వయోవృద్ధులు దివ్యాంగుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జె.మాధవి, రవికుమార్, జివిఎంసి 8వ జోన్ ఏపీడీ శ్రీరామ్, నాదెళ్ల జ్యోతి, అలీమ్ కో వైద్యులు శ్వేత తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై వినతుల స్వీకరణ

విశాలాంధ్ర – గోపాలపట్నం: గ్రేటర్ విశాఖ జీవీఎంసీ కోఆప్షన్ మెంబర్ బెహరా భాస్కరరావు ఆధ్వర్యంలో 91వ వార్డు 471 సచివాలయం పరిధిలో గల గోపాలపట్నం పోలీస్ స్టేషన్ డౌన్ విద్యానగర్‌లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి 400 మంది లబ్ధిదారులకు జగనన్న బ్రోచర్స్‌ను అందజేసి వివిధ సమస్యలపై వినతులను ప్రజల నుంచి స్వీకరించారు. ఈ కార్యక్రమంలో 91వ అధ్యక్షులు గునిశెట్టి శ్రీనివాసరావు, 92వ వార్డు అధ్యక్షులు జి.అప్పల స్వామి నాయుడు, గేదెల మురళీకృష్ణ, దానియేలు, కడితిరాజు, చెంగల హరినాథ్, టిఎస్ఆర్ గోవింద్,



ఊటపల్లి గోవిందు, దేరెడ్ల సత్యనారాయణ రెడ్డి, కడితి భాగ్యలక్ష్మి, బల్లంకి వెంకట్రావు, కొండబాబు, బందారు శ్రీనివాసరావు, తెలుకుల రమేష్, చిరంజీవి, జివి రమణ, రాజి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సన్యాసిరావు, సిఓ ఝాన్సీ పాల్గొన్నారు.

పంట నష్టం అంచనాలో జాప్యం తగదు

విశాలాంధ్ర – మాకవరపాలెం: తుఫాను హెచ్చరికలను నిర్లక్ష్యం చేసి తుఫాను నష్టం అంచనా వేయడంలో జాప్యం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా మాకవరపాలెం మండల టీడీపీ, జనసేన పార్టీ నాయకులు సోమవారం తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేసి తహశీల్దార్ ప్రసాదరావుకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆర్‌వై పాత్రుడు మాట్లాడుతూ రైతు వద్ద ప్రతి వడ్ల గింజ కొనాలని కౌలు రైతులను కూడా ఆదుకోవాలని తొందరలోనే రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో శెట్టిపాలెం సర్పంచ్ అల్లు రామనాయుడు, మండల టీడీపీ ఉపాధ్యక్షుడు చిరంజీవి, కార్యదర్శి బుచ్చియ్ నాయుడు, టిడిపి రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ స్వామి, జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చెప్పా

నానాజీ, జనసేన ఉమ్మడి జిల్లా సంయుక్త కార్యదర్శి నమ్మి రమణ రాజు, టిడిపి పార్టీ మాజీ వైస్ ఎంపీపీ గోవింద, పాపి పాలెం టిడిపి నాయకుడు వరహాలు బాబు, నియోజవర్గ మీడియా ఇంచార్జ్ కోసూరు శ్రీను, జోగుపాత్రుడు, శంకర్రావు, టిడిపి నాయకులు, జనసేన పార్టీ యామల లోవరాజు, కొండలరావు, పోతురాజు పాల్గొన్నారు.

పశు వైద్యశాల తనిఖీ

విశాలాంధ్ర – చీడికాడ: మండలంలోని ఖండివరం గ్రామంలో పశువైద్యశాలను పశు వైద్య సహాయ సంచాలకులు వి.చిట్టినాయుడు సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామాలలో నిర్వహిస్తున్న పశువిజ్ఞాన బడి ద్వారా అమాలవుతున్న లింగనిర్ధారిత 1962 అంబులెన్సు గురించి పాడి రైతులకు తెలియజేయాలని పశువైద్యాధికారి గణేష్‌ను ఆదేశించారు. ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ పథకం ద్వారా పాడి రైతులకు 35 శాతం సబ్సిడీపై అందిస్తున్న రెండు లక్షలు ఇచ్చే రుణం నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ ద్వారా 50 శాతం సబ్సిడీపై 20 లక్షల నుండి కోటి రూపాయలు వరకు ఇచ్చే రుణాలపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు.

దళిత సంక్షేమ సంఘం నూతన కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర – చింతూరు: చింతూరు దళిత సంక్షేమ సంఘం నూతన కమిటీ ఎన్నిక ఆదివారం చింతూరు భాస్కర విద్యానికేతన్ స్కూల్‌లో జరిగింది. అధ్యక్షులుగా పట్రా రమేష్, ఉపాధ్యక్షులుగా ఇంటి సుదర్శన్, ప్రధాన కార్యదర్శిగా లాడే శ్రీనివాసరావును ఎన్నుకోవడం జరిగింది. అలాగే కోశాధి కారిగా నక్కా రజని కుమార్, గుండెపోగు శ్రీనివాస్, మీడియా సలహాదారులుగా చదలవాడ కృపాకర్, సభ్యులుగా పట్రా వెంకటేశ్వర్లు, ఆనంద్, పట్రా వెంకటలక్ష్మి, గంట్ల శ్రీను, కట్టా శ్రీను, శెట్టి దుర్గారావు, పట్రా జీవన రత్నంలు ఎన్నికయ్యారు.

20న సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర – దుంబ్రిగూడ: మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఈనెల 20న సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ఉషారాణి తెలిపారు. ఎంపీపీ ఈశ్వరి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరుగుతుందని అన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు తప్పక హాజరు కావాలని ఆమె పేర్కొన్నారు.

21న రక్తదాన శిబిరం

విశాలాంధ్ర – మాకవరపాలెం: ఈ నెల 21న సీఎం జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని మాకవరపాలెం ఎంపిపి రుత్తల సత్యనారాయణ, పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద సోమవారం రక్తదాన శిబిరం పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెదబొడ్డేపల్లిలోని ఎమ్మెల్యే క్యాంపుకార్యాలయంలో ఈ శిబిరం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ పార్టీ నాయ కులు భద్రాచలం, పిల్లా శ్రీను, బాల, రమణ, నాగేశ్వరరావు, సర్వం వైస్ ఎంపీపీ రాజా రావు, రావన్నపాలెం సర్పంచ్ అయ్యప్ప, బయ్యవరం వై యస్సార్ పార్టీ నాయకులు శ్రీను, హరిబాబు పాల్గొన్నారు.

నారా లోకేష్‌ను కలిసిన శివాజీ

విశాలాంధ్ర – మధురవాడ: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యువగళం పాదయాత్ర 3119 కిలోమీటర్ల మైలురాయిని పూర్తి చేసుకున్న సందర్భంగా విశాఖ జిల్లా, గాజువాక నియోజకవర్గం, స్టీల్ ప్లాంట్ సి.డబ్ల్యూసి-1 సెక్టర్-5 లో ఆయన్ని మర్యాద పూర్వకంగా టీఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతి శివాజీ, హేమలత దంపతులు కలిశారు. విశాఖ పార్లమెంటరీ కార్యదర్శి నాగోతి సూర్యప్రకాష్, మధురవాడ సీనియర్ నాయకులు నాగోతి అప్పలరాజు, నాగోతి రాము, శంకర్, నాగోతి రామారావు తదితరులు వున్నారు.

కుసులవాడలో లక్ష దీపోత్సవం

విశాలాంధ్ర – ఆనందపురం: ఆనందపురం మండలం కుసులవాడ శివాలయంలో సుబ్రహ్మణ్య షష్టి సందర్భంగా సోమవారం లక్ష దీపోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కుసులువాడ, గొట్టిపల్లి, రామునేని పేట, ముకుందపురం, రాగాని గూడెం తదితర గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. 12 గంటల నుండి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసారు. సాయంత్రం శివాలయంలో లక్ష దీపోత్సవాలో మహిళలు పాల్గొని భక్తిశ్రద్ధలతో దీపాలంకరణ చేశారు.

వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ వితరణ



విశాలాంధ్ర – అనంతగిరి: గుమ్మ పంచాయితీ చేరుకుబిడ్డ ఎంపీపీ పాఠశాలలో 80 మంది స్కూల్ పిల్లలకు గ్రామంలో గల 120 మంది ఆడ మగ వళ్లకు బట్టలు పంపిణీ కార్యక్రమం జరిగింది. విశాఖపట్నంకు చెందిన వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ మల్ల అనూష చేతులమీదుగా బట్టలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ మేనేజర్ పిలా హరి ప్రసాద్, రవి కిరణ్, గాలి నరేంద్ర, ఉపాధ్యాయులు దేముడు, సుధా రాణి, శివ శ్రీను, జగరపు శ్రీను, బిడ్డ చిన్న దేముడు, బిడ్డ లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

కొత్త హెయిర్ ఆయిల్ 'సంపూర్ణ'ను విడుదల చేసిన పారాచూట్ అడ్వాన్స్ డ్

విశాలాంధ్ర – విశాఖ సిటీ: మారికో లిమిటెడ్ ప్రీమియం హెయిర్ న్యూరిష్‌మెంట్ బ్రాండ్ అయిన పారాచూట్ అడ్వాన్స్‌డ్, కేశ సంరక్షణలో సరికొత్త ఆవిష్కరణ – పారాచూట్ అడ్వాన్స్‌డ్ సంపూర్ణ హెయిర్ ఆయిల్‌ను ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు తీసుకువస్తోంది. పారాచూట్ అడ్వాన్స్ డ్ సంపూర్ణ కోకోనట్ హెయిర్ ఆయిల్ వినియోగదారులకు ఒత్తైన, పొడవాటి, నల్లని జుట్టును అందించడంలో తిరుగులేని పరిష్కారాన్ని అందించడం ద్వారా శిరోజ సంరక్షణలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడానికి సిద్ధంగా ఉందని మారికో లిమిటెడ్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ సోమశ్రీ బోస్ అవస్థి ఈ కొత్త ఆవిష్కరణ గురించి వివరించారు.

గాజువాకలో లోకేష్ యువగళం పాదయాత్ర

విశాలాంధ్ర – గాజువాక: టీడీపీ యువనేత నారా లోకేష్ యువగళం పాదయాత్రకు గాజువాకలో ఘన స్వాగతం లభించింది. ఇప్పటివరకు నడిచిన మొత్తం దూరం 3119 కిలోమీటర్లు. మంగళవారం 226వరోజు యువగళం లోకేష్ పాద యాత్ర గాజువాకలో ముగిసింది. వివరాలు ఇలా ఉన్నాయి. గాజువాక అసెంబ్లీ నియోజకవర్గంలో మంగళవారం ఉదయం 8.00 గంటలకు విశాఖ సిడ్కాబ్సెన్-1 క్యాంప్ సైట్ వద్ద నుంచి పాదయాత్ర ప్రారంభమైంది. ఈ యాత్ర నెహ్రూ పార్కు, తెలుగుతల్లి విగ్రహం మీదుగా దుర్గానగర్ బస్టాప్ వరకు యాత్ర కొనసాగింది. కెనరా బ్యాంక్ మీదుగా చినగంట్యాడ అక్కడ యువనేతతో రైతులు అడుగులు కలిపారు. ఎస్ఎఫ్ఎస్ స్కూలు వద్ద హమాలీ వర్కర్లతో మాట్లాడారు. ఆర్ కె హాస్పటల్ వద్ద స్థానికులతో లోకేష్ కలిశారు. పోలీస్ స్టేషన్ జంక్షన్ మీదుగా టీసీఆర్ అండ్ టీబీకె కాలేజ్ వద్ద లాయర్లతో కలిశారు. అలాగే శ్రీనగర్ లో అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు తమ సమస్యలు యువ నేత లోకేష్ కు నివేదించారు. భోజన విరామస్థలంలో అగ్రిగోల్డ్ బాధితులు, మీసేవా నిర్వాహకులతో విన్నపాలు స్వీకరించారు.

కూర్మపాలెం జంక్షన్ లో స్టీల్ ప్లాంట్ పరిరక్షణ సమితి ప్రతినిధులతో భేటీ అయ్యారు. పాదయాత్ర ముగింపులో భాగంగా సుమారు 5.00 గంటలకు గ్రేటర్ విశాఖ గాజువాక నియోజకవర్గం శివాజీనగర్ లో యువగళం పాదయాత్ర ముగింపు పైలాన్ ఆవిష్కరణను లోకేష్ చేపట్టారు. ఈ కార్యక్రమం లో మాజీ మంత్రులు చింతకాయల అయ్యన్నపాత్రుడు, బండారు సత్యనారాయణ మూర్తి, గంట శ్రీనివాసరావు, ఎమ్మెల్యే వి జీ వీ ఆర్ నాయుడు (గణబాబు), తెలుగు దేశం పార్టీ విశాఖపట్నం పార్లమెంటరీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ రావు, జనసేన పార్టీ గాజువాక నియోజకవర్గం ఇంచార్జ్ కోన తాతా రావు, కార్పొరేటర్లు బొండా జగన్, లేళ్ళ కోటేశ్వరరావు, గంధం శ్రీనివాసరావు, పల్లా శ్రీనివాసరావు, మొల్లి ముత్యాలు నాయుడు ఇంకా టీడీపీ, జనసేన నుంచి పార్టీల శ్రేణులు, నాయకులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

తిరస్కరించిన అర్జీలకు వివరణ ఇవ్వాలి

విశాలాంధ్ర బ్యూరో–అనకాపల్లి: స్పందన కార్యక్రమంలో వచ్చే అర్జీలలో తిరస్కరించిన వాటిలో అందుకు గల కారణాలను తెలియజేయాలని జిల్లా కలెక్టర్ రవి పట్టాన్ శెట్టి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి దరఖాస్తులు, ఫిర్యాదులు స్వీకరించారు. స్పందన అర్జీలను వేగంగా పరిష్కరించాలన్నారు. 360 దరఖాస్తులు రాగా వీటిలో ఎక్కువగా భూ సమస్యలు, రేషన్ కార్డుల దరఖాస్తులు వచ్చాయి. కలెక్టర్ తోపాటు జాయింట్ కలెక్టర్ ఎం జాహ్నవి, డిఆర్ఓ బి.దయానిధి, ఈ ఎస్ డబ్ల్యు ఎస్ ప్రత్యేక అధికారి మంజులవాణి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను చట్టపరిధిలో సత్వరమే పరిష్కారించాలని సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి సత్వర న్యాయం చేయాలని ఎస్పీ కె.వి. మురళీకృష్ణ అన్నారు.సోమవారం ఎస్పీ కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమంలో ఆయన నేరుగా ఫిర్యాదులు స్వీకరించారు.ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్పందన ఫిర్యాదులపై తీసుకున్న చర్యలపై నిర్ణీత సమయంలో నివేదికను అందించాలని అధికారులకు సూచించారు.వచ్చిన 45 ఫిర్యాదు లలో ఆస్తి తగాదాలు, కుటుంబ కలహాలు, చీటింగ్ తదితర ఫిర్యాదులు ఉన్నాయి.

ఎన్నికల సమాచారంతో సిద్ధంగా ఉండాలి

విశాలాంధ్ర – విశాఖ కలెక్టరేట్: ఈ నెల 22, 23 తేదీల్లో కేంద్ర ఎన్నికల సంఘం ప్రతినిధుల బృందం ఆంధ్రప్రదేశ్లో పర్యటించనుందని, విజయవాడలో జరిగే ఈ సమావేశానికి సంబంధించి ఎలక్షన్ సమాచారంతో సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేశ్ కుమార్ మీనా జిల్లా కలెక్టర్లు, పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం ఆయన కేంద్ర ఎన్నికల సంఘం రాష్ట్రంలో నిర్వహించు సమావేశానికి సంబంధించిన వివిధ అంశాలపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎన్నికల సన్నద్ధత సమావేశం నిర్వహించారు. కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ డా ఎ మల్లిఖార్జున జాయింట్ కలెక్టర్ కేఎస్ విశ్వనాథన్ తో కలిసి హాజరయ్యారు. ముఖేశ్ కుమార్ మీనా మాట్లాడుతూ ఈ నెల 22, 23 తేదీల్లో కేంద్ర ఎన్నికల సంఘం ప్రతినిధుల బృందం విజయవాడలో జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎలక్టోరల్ రోల్, జెండర్, ఈపి రేషియో, అనామలీస్, రాజకీయ పార్టీల ఫిర్యాదులు, ఎపిక్ కార్డ్ జారీ, పంపిణీ, పోలింగ్ కేంద్రాల సమాచారం, మానవ వనరుల లభ్యత, లాజిస్టిక్స్ అవసరాలు, ఈవిఎంల పంపిణీ, సేకరణ కేంద్రాలు, పోలింగ్ శిక్షణ, సమస్యాత్మక కేంద్రాల గుర్తింపు, మ్యాపింగ్ తదితర అంశాలకు సంబంధించిన కేంద్ర ఎన్నికల సంఘం కోరిన సమాచారంతో సమావేశానికి అందరూ సిద్ధంగా ఉండాలని ఆయన సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో డి.ఆర్.ఓ కె.మోహన్ కుమార్, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, భాస్కర్ రెడ్డి, ఎస్డీసీలు, ఎలక్షన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి చేయూత

విశాలాంధ్ర – వి.ఆర్.పురం: మండలంలోని సీతంపేట గ్రామంలో ప్రమాదవశాత్తు ఇటీవల సంభవించిన అగ్ని ప్రమాదానికి గురై సర్వం కోల్పోయిన కుటుంబ సభ్యులను జనసేన పార్టీ మండల అధ్యక్షుడు ములకాల సాయికృష్ణ ఆధ్వర్యంలో పరామర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కుర్ర రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ భారీ ఆస్తి నష్టం జరిగిందని, కట్టుబట్టలతో బయటపడ్డ బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పార్టీ తరఫున పదివేల రూపాయలు ఆర్థిక సహాయం, నిత్యావసరాలు అందించారు. ఈ కార్యక్రమంలో రంపచోడ వరం మండల అధ్యక్షులు పోతుల శ్రీను, ఎటపాక మండల అధ్యక్షులు మారాసు గంగాధర్, చింతూరు మండల నాయ కులు పెద్ది, కొనకం శ్రీనివాస్, మండల నాయకులు పాల్గొన్నారు.

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించండి

యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు రామారావు

విశాలాంధ్ర – పెందుర్తి: అంగన్వాడీల న్యాయపరమైన సమస్యలు వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు లక్కు రాజు రామారావు జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు. యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు షేక్ షఫీ వల్లి, శివకుమార్ తో కలిసి కలెక్టర్ మల్లికార్జునను కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీలకు అన్ని విధాల అన్యాయం చేశాయని ఆవేదన వ్యక్తం చేశారు. రోజంతా పనిచేయించుకుంటూ కనీస వేతనం కూడా ఇవ్వలేని పరిస్థితిలో ప్రభుత్వాలు ఉన్నాయని మండిపడ్డారు. నిబంధనల ప్రకారం అంగన్వాడీలకు నెలకు 26 వేలు కనీస వేతనం ఇవ్వాలని, అలాగే పింఛన్, గ్రాట్యుటీ, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని అంగన్వాడీల సమస్యలను తప్పక నెరవేరుస్తామని రామారావు హామీ ఇచ్చారు.

అంగన్వాడీ కేంద్రాలను తెరుస్తున్న అధికారులను అడ్డుకున్న టిడిపి నాయకులు

విశాలాంధ్ర – పాయకరావుపేట: సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అంగనవాడీ కార్యకర్తలు ధర్నా చేస్తున్న నేపథ్యంలో అంగనవాడీ కేంద్రాలను మూతపడ్డాయి. మూత పడ్డ అంగనవాడీ కేంద్రాలను అధికారులు టీమ్లుగా వేసుకొని తెరిచేందుకు ప్రయత్నాలు చేయగా వారిని టిడిపి నాయకులు అడ్డుకున్నారు. పట్టణం లోని మండల పరిషత్ కార్యాలయం వద్ద ఉన్న అంగనవాడీ కేంద్రాన్ని తెరవబోతున్న అధికారులను టిడిపి పట్టణ అధ్యక్షులు పెదిరెడ్డి శ్రీను, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు మల్లువలస రమాకుమారి అడ్డుకు న్నారు. అంగనవాడీ కార్యకర్తల సమస్యలు పరిష్కరించిన తర్వాతనే వారి చేతనే కేంద్రాలను తెరవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పెదిరెడ్డి నాగ వెంకట రమణ, తెలుగు యువత పట్టణ అధ్యక్షుడు గుల్లా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

వైద్యాన్ని ప్రజలకు మరింత చేరువ చేసిన వ్యక్తి జగన్

విశాలాంధ్ర – జీకేవీధి: నాడు ఆరోగ్యశ్రీని తీసుకొచ్చి మహానేత వైయస్.రాజశేఖరరెడ్డి పేదల పాలిట దేవుడిగ నిలిచారని, నేడు వైద్యాన్ని ప్రజలకు మరింత చేరువ చేసి జననేత జగన్ మోహన్ రెడ్డి ప్రజల హృదయాల్లో నిలిచిపోయారని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి అన్నారు. డాక్టర్ వైయస్సార్ ఆరోగ్యశ్రీ కింద రూ.25 లక్షల వరకు ఉచిత వైద్యం పెంపు కార్యక్రమ ప్రారంభోత్సవంలో భాగంగా జీకే వీధి మండల కేంద్రంలో ఉన్న గ్రామ సచివాలయంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో భాగ్యలక్ష్మి గారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గత ప్రభుత్వాలకు మెరుగుగా, తండ్రి పేదలకు ఒక పథకం పెట్టి మేలు చేస్తే కొడుకుగా జగన్మోహన్రెడ్డి దానికి మరింత ఊతమిస్తూ అందరి హృదయాల్లో స్థానం సంపాదించుకు న్నారన్నారు. 104, 108, ఆరోగ్యశ్రీ ద్వారా పేద ప్రజలు ఈరోజు ఉచితంగా వైద్యం పొందగలుగుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోయిన కుమారి కుమారి, జెడ్పీటీసి కిముడు శివరత్నం, రాజు, గిరి, బిల్లిని లక్ష్మణ్, ఎంపీడీవో ఉమా మహేశ్వరరావు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పాడేరు ఎమ్మెల్యేకు నిరసన సెగ

విశాలాంధ్ర – జీకేవీధి: పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మికి సోమవారం నిరసన సెగ తగిలింది. జీకెవీధి మండల కేంద్రానికి వైసిపి నాయకులతో ముఖ్య సమావేశానికి వస్తున్న ఆమె కారును అంగన్వాడీలు అడ్డుకున్నారు. తమ సమస్యలు పరిష్కరించాలని నినాదాలు చేశారు. దీంతో ఎమ్మెల్యే కారు దిగి వారితో మాట్లాడారు. తమ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.

పైపులైను ఏర్పాటు నిర్ణయాన్ని విరమించుకోవాలి

విశాలాంధ్ర – పాయకరావుపేట: కాకినాడ జిల్లాలో ఏర్పాటు చేస్తున్న పరిశ్రమల వ్యర్థాలను పాయకరావుపేట మండలం, కుమారపురం రెవెన్యూ పరిధిలో సముద్ర తీరంలో కలపడానికి వేయాలని తలపెట్టిన పైపులైను పనులు నిలిపివేయాలని పలువురు సర్పంచ్లు, మత్స్యకారులు సోమవారం స్పందనలో జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. ఇప్పటికే సముద్ర తీరం వెంట ఏర్పాటు చేసిన పరిశ్రమల వల్ల మత్స్యకారులకు జీవనోపాధి లేకుండా పోతుందని తెలిపారు. ఉపాధి లేక మత్స్యకార గ్రామాల్లోని ప్రజలు వలసలు వెళ్తున్నారని తెలిపారు. అంతేగాక వ్యర్థాలు సముద్రంలో వదలడం వల్ల మత్స్యకార గ్రామాల్లో ప్రజలు రోగాల బారిన పడుతున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో మత్స్యకార కార్పొరేషన్ డైరెక్టర్ చోడిపల్లి శ్రీనివాసరావు, సర్పంచ్ కోడా కోటేశ్వరరావు, పిరమ్మ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఏపీకి జగనే ఎందుకు కావాలి

విశాలాంధ్ర – మల్కాపురం: ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలి.. అనే కార్యక్రమాన్ని సోమవారం స్థానికంగా నిర్వహించారు. క్లస్టర్ మండల పార్టీ ప్రెసిడెంట్ కలిదిండి బద్రీనాథ్, 61, 62 వార్డ్ కార్పొరేటర్లు కొణతాల సుధా, బల్లా లక్ష్మణరావు, జెసిఎస్ క్లస్టర్ కన్వీనర్ బోయల్లి నాగభూషణం, వార్డ్ అధ్యక్షులు జి.వి.ఎస్.ఎన్.రాజు, బిశెట్టి గణేష్ వారి ఆధ్వర్యంలో గాంధీజీ వీధి (344) సచివాలయ పరిధిలో నిర్వహించారు.

యువగళం ముగింపు సభను విజయవంతం చేద్దాం

విశాలాంధ్ర – వి. మాడుగుల: ఈ నెల 20న విజయనగరం జిల్లా భోగాపురం వద్దగల పోలిపల్లిలో జరుగనున్న తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం ముగింపు మహా సభను విజయవంతం చేయాలని మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు పైలా ప్రసాదరావు పిలుపు నిచ్చారు. సోమవారం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాల నుంచి వేలాదిగా టిడిపి నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని కోరారు.

కడుపు నొప్పి తాళలేక మహిళ ఆత్మహత్య

విశాలాంధ్ర – వి.మాడుగుల: మాడుగుల మండలం సాగర్ణపాలెం గొడుగులవీధికి చెందిన ఓ మహిళ కడుపు నొప్పి తాళలేక ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఎస్సై దామోదర్నాయుడు అందించిన వివరాల మేరకు ఈ నెల 17వ తేదీ రాత్రి రెడ్డి మరియ(38) కడుపు నొప్పితో బాధపడుతూ ఇంటి వద్ద ఎవరూ లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిందని పేర్కొన్నారు.

జగన్ పుట్టినరోజు పురస్కరించుకొని ఆటల పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర – పాయకరావుపేట: ఈనెల 21వ తేదీన ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూటూరు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆటల పోటీలు చేపట్టారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో ప్రారంభమయ్యాయి. నియోజకవర్గ స్థాయిలో జరిగే ఆటల పోటీలకు వాలీబాల్ పోటీలకు 20టీములు, కబడ్డీ పోటీలకు 10టీములు నమోదు అయ్యాయి. యువతను క్రీడల్లో ప్రోత్సహించాలనే ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని ఆటల పోటీలు ఏర్పాటు చేసినట్లు గూటూరు శ్రీనివాసరావు తెలిపారు. ఈకార్యక్రమంలో వైసీపీ నాయకులు దేవవరపు సూర్యప్రకాశ, జెడ్పీటీసీ లంకా సూర్యనారాయణ, వైస్ ఎంపిపి వల్లెల మణికంఠ స్వామి, ధనిశెట్టి బాబూరావు, కోఆప్షన్ సభ్యులు కాదా రామకృష్ణ, పాల్తేరు సర్పంచ్ గోసల కృష్ణ, ఐసరపు తాతారావు, కేతనకుర్తి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులు నిరసన

విశాలాంధ్ర – సీలేరు: అల్లూరి సీతారామరాజు జిల్లా సిఐటియు అధ్యక్షులు బోనంగి చిన్నయ్య పడాల్, జీకేవీధి సిఐటియు కార్యదర్శి గదుతూరి సత్యనారాయణ, దారకొండ నుంచి సిపిఎం పార్టీ నాయకులు బాకూరి కోటేశ్వరరావు అధ్యక్షతన రాష్ట్ర యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ స్టేట్ కమిటీ పిలుపుమేరకు ఏపి జెన్కో విద్యుత్ కాంట్రాక్టు కార్మికులు భారీ నిరసన తెలిపారు. అనంతరం ఎస్ఈకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చిన్నయ్యపడాల్ మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో పనిచేస్తున్నటువంటి కాంట్రాక్ట్ కార్మికులందరినీ కూడా బేషరతుగా పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులందరికీ డైరెక్ట్గా పేమెంట్ ఇవ్వాలని, కార్మికులందరికి కూడా డైరెక్ట్ పేమెంట్ ఇవ్వాలన్నారు. ఉద్యోగ భద్రత తదితర డిమాండ్లు తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

వివాహిత ఆత్మహత్య

విశాలాంధ్ర – చోడవరం: చోడవరం శివారు అన్నవరం వీధికి చెందిన వివాహిత మామిడిపాక మహాలక్ష్మి (36) అనుమానస్పద రీతిలో సోమవారం నాడు ఇంట్లోనే చనిపోయినట్లు కుటుంబ సభ్యులు, బంధువులు తెలిపారు. ఆర్య వైశ్య కులం నకు చెందిన మృతురాలు చిన్న టిఫిన్ దుకాణం పెట్టుకుని జీవనం సాగించేది. మృతురాలు కి భర్త శ్రీనివాసరావు ఇద్దరు మగ పిల్లలు ఉన్నారు. మృతురాలు భర్త వెల్డింగ్ వర్క్ చేస్తుంటాడు. భర్త శ్రీనివాసరావు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. చోడవరం ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ తనిఖీ చేసి అనకాపల్లి ఎన్టీఆర్ హాస్పిటల్ కు పోస్టుమార్టం కోసం పంపించారు.

ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర – ఆనందపురం: రోడ్డు ప్రమాదాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఆనందపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ రామచంద్రరావు పేర్కొన్నారు. సోమవారం

ఆనందపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీఐ మాట్లాడుతూ ఇటీవల విద్యార్థులు రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. ఆటోలో వెళ్లేటప్పుడు నిబంధనలకు లోబడి ఆటోలో కూర్చోవాలన్నారు. ముఖ్యంగా డ్రైవర్ సీటు పక్కన విద్యార్థులు కూర్చోరాదన్నారు. పరిమితికి మించిన ఆటోలో ప్రయాణించరాదన్నారు. రోడ్డు దాటేటప్పుడు వాహనాలను గమనించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆటోలో ఒంటరిగా ప్రయాణించరాదన్నారు. ఈ కార్యక్రమంలో లా అండ్ ఆర్డర్ ఎస్సైలు గంట్యాడ సంతోష్, పందిరి శివ, పోలీసు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

ఆలిండియా అంతర్ విశ్వ విద్యాలయాల ఖోఖో పోటీలకు వైట్ విద్యార్థిని

విశాలాంధ్ర బ్యూరో – అనకాపల్లి: ఆలిండియా అంతర్ విశ్వ విద్యాలయాల ఖో ఖో పోటీలకు వైట్ విద్యార్థిని ఎంపికైనట్లు కళాశాల యాజమాన్యం తెలిపింది. ఈ నెల 16 ,17 న జె.ఎన్.టి.యు. జి.వి అంతర కళాశాలల ఖో ఖో పోటీలలో స్థానిక దాడి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ బి.టెక్ రెండవ సంవత్సరం చదువుతున్న సిఎస్ఇ విద్యార్థి బి.అలేఖ్య గోల్డ్ మెడల్ సాధించి, డిసెంబర్ 26 నుండి 30 తేదీలలో చెన్నై సెంట్రల్ యూనివర్సిటీలో జరుగు అంతర్ విశ్వ విద్యాలయాల ఖో ఖో పోటీలలో పాల్గొనున్నట్లు కళాశాల ఫిజికల్ డైరెక్టర్ బి.సిహెచ్ శ్రీనివాసరావు తెలిపారు. కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. ఆర్. వైకుంఠరావు , డీన్ అకాడెమిక్స్ , డాక్టర్ . కే పార్వతి, డీన్ అకాడెమిక్స్ కో ఆర్డినేటర్ కృష్ణ నాగ్ మరియు కళాశాల అధ్యాపక , అధ్యాపకేతర సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

జగన్మోహన్ రెడ్డి లాంటి అరాచక ముఖ్యమంత్రి

దేశంలో ఎవరూ లేరు

విశాలాంధ్ర – విశాఖ కలెక్టరేట్: రాష్ట్రంలో జరిగిన ఓట్ల కుంభకోణంపై తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ ను యువగళం పాదయాత్ర స్టీల్ ప్లాంట్లో సోమవారం మధ్యాహ్నం కలిసి తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ వినతి పత్రం అందజేశారు. ఈనెల 20వ తేదీన విజయనగరం జిల్లా పోలిపల్లిలో నిర్వహించే యువగళం బహిరంగ సభకు ప్రజలు లక్షల సంఖ్యలో తరలి రావాలని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ పిలుపునిచ్చారు. యువగళం బహిరంగ సభకు తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు కూడా హాజరవుతారని తెలిపారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి లాంటి అరాచక ముఖ్యమంత్రి దేశంలో ఎవరూ లేరన్నారు. ఎన్నికలలో ఓటమి చెందుతామనే భయంతో రాష్ట్రవ్యాప్తంగా 24 లక్షలకు పైగా ఓట్లను అక్రమంగా తొలగించారని ఆరోపించారు. ఈ పరిస్థితులలో రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, ప్రజలందరూ సుఖీక్షంగా ఉండాలన్నా వైయస్ జగన్మోహన్ రెడ్డి గద్దె దిగితేనే సాధ్యం అవుతుంది అన్నారు. ఈ నేపథ్యంలోనే పోలిపల్లి లో జరిగే బహిరంగ సభకు మన ఇంటి కార్యక్రమంలా భావించి ప్రతి ఒక్కరూ రావాలన్నారు. వైయస్ జగన్ ఎన్ని ఆక్రమాలకు పాల్పడినా రాబోయే రోజులలో తెలుగుదేశం జనసేన కూటమి ఘన విజయం సాధించడం ఖాయమన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సాగిస్తున్న అరాచక పాలనకు వ్యతిరేకంగా యువగళం పాదయాత్రను ప్రారంభించారన్నారు. రాష్ట్రంలో అనేక ప్రాంతాలలో పాదయాత్ర చేసిన లోకేష నేటితో ముగిసిన లోకేష్ యువగళం పాదయాత్ర విశాఖ జిల్లాలోని అగనంపూడి వద్ద ముగించిన లోకేష్ పాదయాత్ర మొత్తం 97 నియోజకవర్గాల్లో 226 రోజులపాటు కొనసాగిన పాదయాత్ర అన్ని జిల్లాల్లో లోకేష్ యువగళం పాదయాత్రకు బ్రహ్మరథం పట్టిన ప్రజలు తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంటు కమిటీ కార్యదర్శి బోడేపూడి దొరబాబు, డాక్టర్ పహాద్ నిజాముద్దీన్, వి.మురళి మోహన్, బి.శ్రీనివాస్ , ఎమ్.వినోద్, ఎమ్. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.